క్లుప్తంగా

108 సేవలపై ఆరా



సిబ్బందితో మాట్లాడుతున్న డీఓఓ జగన్నాథరావు

మందస: మండలంలో 108 అంబులెన్స్ సేవలపై డివిజనల్ ఆపరేషన్ అధికారి గండేపల్లి జగన్నాథరావు గురువారం తనిఖీ చేశారు. మందులు, వాహనం పనితీరు, సాంకేతికత, పరికరాల ఎలా ఉన్నాయో పరిశీలించారు. డ్యూటీ చార్టు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఈఎంటీ ఎ.మోహనరావు, పైలట్ వి.మురళీమోహన్ పాల్గొన్నారు.

ట్రైసైకిల్ వితరణ



యోగికి ట్రైసైకిల్ అందిస్తున్న సంస్థ ప్రతినిధులు

కవిటి: మండలంలోని బొరివంక పంచాయతీ బొగిడియాపుట్టుగకు చెందిన యోగి అనే పెరాలిసిస్ బాధితుడికి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆపన్నహస్తం అందించింది. కంచిలి మండలం తలతంపరలో నిర్వహిస్తున్న సీతయ్య ఫౌండేషన్ సంస్థతో బాధితుడి దీనస్థితిని వివరించి సాయాన్ని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన సీతయ్య ఫౌండేషన్ సంస్థ ఓ ట్రైసైకిల్‌ను అందించింది. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ, కేఎంఆర్ చిట్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పలాస క్రీడాకారుల ప్రతిభ



రాణించిన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

కాశీబుగ్గ: ఈ నెల 4, 5, 6 తేదీలలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరిగిన క్రీడాపోటీల్లో పలాస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాణించారు. టెన్నికాయిట్ పోటీల్లో అండర్- 17 విభాగంలో బి.సిద్ధార్థ, అండర్-14 విభాగంలో పొందర శ్రావణి పాత్రో, యాదం వరలక్ష్మి, అండర్-19 విభాగంలో తెలుకల గణేష్ ప్రతిభ కనబరిచారు. వీరితో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు పి.తవిటయ్య, బి.శంకరరావు, ఆర్ శ్రీనివాసరావులను హెచ్ఎం డి.దాశరథి, ఉపాధ్యాయులు టి.చిట్టిబాబు గురువారం అభినందించారు.

ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు



లక్కీడ్రా తీస్తున్న డిపో మేనేజర్ సీతారామనాయుడు

కాశీబుగ్గ: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని పలాస డిపో మేనేజర్ ఆర్.సీతారామనాయుడు అన్నారు. పలాస ఆర్టీసీ కాంప్లెక్సులో గురువారం లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు రూ.వెయ్యి విలువ చేసే బహుమతులు అందించారు. రాజేశ్వరి, టి.నందు, రుక్మిణి, యు.రోజా, బి.త్రినాథ్, పార్వతీశంలు విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ పి.సంతోష్‌కుమార్, స్పాన్సర్ లక్కీ షాపింగ్ మాల్ మేనేజర్ వీరాస్వామి, ఆర్టీసీ ప్రయాణికులు, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యా విప్లవానికి శ్రీకారం



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ బోర పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. గురువారం కొత్త శాసనాం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, హెచ్ఎం చిరంజీవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు



నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్ సంతోషి

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గతేడాది ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో ఎక్కువమార్కులు సాధించిన ప్రమీల(బైపీసీ 472 మార్కులు), డి.కుమార్(ఎంపీసీ 449), వి.పవన్‌కళ్యాణ్ (హెచ్ఈసీ 434), శిరీష (బైపిసి 416), తామాడ కోటి(ఒకేషనల్ 427)లకు ఒక్కొక్కరికీ రూ.500 చొప్పున నగదును ప్రిన్సిపాల్ టి.సంతోషి గురువారం అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు పట్టాభిషేకం

ఇది కదా.. అభివృద్ధి



బెండిగేటు వద్ద నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీ

- ఇల్ల స్థలాలపై లబ్ధిదారులకు పూర్తి హక్కు
- సచివాలయాల్లో జోరుగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- ఆనందంలో జగనన్న కాలనీ ఇళ్ల లబ్ధిదారులు

మండలం	సచివాలయాలు	పంపిణీ చేసిన స్థలాలు	రిజిస్ట్రేషన్ అయినవి	రిజిస్ట్రేషన్ కావాల్సినవి
వజ్రపుకొత్తూరు	25	1190	593	564
మందస	29	990	596	384
పలాస	16	895	435	450
మున్సిపాలిటీ	16	2618	1412	1206
మొత్తం	86	5693	3036	2604

వజ్రపుకొత్తూరు: అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఉచితంగా ఇళ్ల స్థలాల పంపిణీ చేయడమే కాకుండా సంబంధిత స్థలంపై పూర్తి హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వడమే గాని వాటిపై పూర్తి హక్కులు కల్పించిన దాఖలాలు లేవు. దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వం పంపిణీ చేసిన స్థలాలపై పదేళ్ల తర్వాత పూర్తి హక్కులు సంక్రమించేలా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు పేదల స్థలాలకు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు జోరుగా జరుగుతున్నాయి. పలాస నియోజకవర్గం పరిధిలో ఈ నెల 2న ప్రారంభమైన ఈ ప్రక్రియకు సంబంధించి వారం రోజుల వ్యవధిలో 3036 మందికి రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. మిగిలిన వారికి మరో వారంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సచివాలయ కార్యదర్శి, వీఆర్‌ఓ, వెల్ఫేర్ అసిస్టెంట్ ఈకేవైసీ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేసి దస్తావేజులను లబ్ధిదారునికి ఉచితంగా అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థలపత్రాలు అందుకున్న కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొంది.



ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న వజ్రపుకొత్తూరు తహసీల్దార్ సురేష్

పేదల జీవితాల్లో వెలుగులు



ఇప్పటి వరకు ఏ ప్రభుత్వమూ చేయని సాయం జగనన్న ప్రభుత్వం చేసింది. ఇంటి స్థలంపై హక్కు కల్పించి ప్రతి మహిళను యజమానిగా చేశారు. పీఎంపురంలో ఇంటి స్థలం ఇచ్చి, రిజిస్ట్రేషన్ చేయించి పత్రాలు అందించారు. ప్రస్తుతం ఇల్లు కూడా నిర్మించుకున్నాను. పూర్తి బిల్లు అందింది. సీఎం జగన్ వల్లే నిరుపేదల జీవితాలు బాగుపడ్డాయి.

– దున్న ధనలక్ష్మి, జగనన్న ఇల్లు లబ్ధిదారు, పెద్దమురహరిపురం

ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం



కంచిలి: పెద్దశ్రీరాంపురం గ్రామస్తులతో సమావేశమైన జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, సాయిరాజ్

కంచిలి: ప్రజా సమస్యలు పరిష్కారానికే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని జెడ్పీ చైర్ పర్సన్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని పెద్దశ్రీరాంపురం, జలంత్రకోట పంచాయతీల్లో గురువారం పర్యటించి స్థానికులతో సమావేశమయ్యారు. గ్రామాభివృద్ధిని ప్రజలకు వివరించారు. అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, పెద్దశ్రీరాంపురం సర్పంచ్ బల్లెడ సుమన్, నేతలు దుర్గాసి ధర్మారావు, కొయిరా గౌడో తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి సమష్టిగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ పిలుపునిచ్చారు. సోంపేట మండలం పాత్ర కొండ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్‌తో కలిసి పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్ధాన శ్రీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, సర్పంచ్ ఖగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు అఖేటి నాగేశ్వరరావు, గోకర్ల ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబును జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ గురువారం పలాసలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సలర్ బల్ల ఉషారాణి, నాయకులు వల్లభ వైకుంఠరావు, డబ్బీరు నాగు, బడగల మధుసూదన్ పాల్గొన్నారు.

అప్పయ్యదొరకు ఘన నివాళులు



కాశీబుగ్గలో అప్పయ్యదొర విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయకులు

కాశీబుగ్గ/వజ్రపుకొత్తూరు/నందిగాం: పంచాయతీ సర్పంచ్ నుంచి పార్లమెంట్ స్థాయికి ఎదిగిన మహామేధావి దివంగత పార్లమెంట్, శాసనసభ సభ్యుడు హనుమంతు అప్పయ్యదొర అని వక్తలు కొనియాడారు. దొర 90వ జయంతి సందర్భంగా పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ కేటీరోడ్డులో ఉన్న అప్పయ్యదొర విగ్రహానికి వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అప్పయ్యదొర కుమారుడు విజయకుమార్ దొర, సోదరుడు హనుమంతు వెంకటరావుదొర, పలాస–కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, హనుమంతు రామ్మోహనదొర, విశ్రాంత జడ్జి దుప్పల వాసు, న్యాయవాది ఒడిశి బాలకృష్ణ, మాజీ ఎంపీపీ కొయ్యి శ్రీనివాసరెడ్డి, నాయకులు మల్లా కృష్ణారావు, మీసాల సురేష్‌బాబు, బోర కృష్ణారావు, పి.వి.సతీష్, పాలిన శ్రీనివాసరావు, రాపాక చిన్నారావు, మరడ భాస్కరరెడ్డి, తమ్మినాన శాంతారాం, బల్ల శ్రీనివాస్, కాటకాన మల్లేశ్వర స్వామి, గండేటి జోగారావు, తమ్మినేని శ్రావణి, ఆర్.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వజ్రపుకొత్తూరు మండలం బెండిగేటు కూడలిలో దొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నందిగాం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో దొర విగ్రహానికి ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, అంబోడి విష్ణు, సర్లాన బైరాగి, లవునిపల్లి ధనరాజ్, కణితి రామచంద్రుడు, రోణంకి ధర్మారావు, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, శాంతారావు, దానయ్య ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మార్చి 9న లోక్ అదాలత్

కాశీబుగ్గ: మార్చి 9న జరగనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పలాస ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి బీఎంఆర్ ప్రసన్నలత కోరారు. గురువారం పలాస కోర్టులో న్యాయవాదులు, బ్యాంకు సిబ్బంది, పోలీస్ ఉన్నత అధికారులతో పాటు కక్ష్యదారులకు ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. క్రిమినల్, సివిల్, ప్రీలిటిగేషన్ కేసుల్లో రాజీ అయ్యేలా కక్షిదారులను చైతన్యం చేయాలన్నారు.

తిలక్ జన్మదిన పోస్టర్లు విడుదల



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు

నందిగాం: వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ జన్మదిన పోస్టర్లను ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16న స్థానిక పార్టీ కార్యాలయం వద్ద తిలక్ జన్మదిన వేడుకలు నిర్వహించనున్నామని తెలిపారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా!



డ్యాన్సులు చేస్తున్న విద్యార్థులు

కోటబొమ్మాళి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఫేర్‌వెల్ డే ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సర విద్యార్థులు సెకెండియర్ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

మందసలో ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు



వైద్యసేవలు అందిస్తున్న సిబ్బంది

మందస: మేజరు పంచాయతీ మందసలో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మద్దిల సంపత్‌రావు ఆధ్వర్యంలో వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెరుకుపల్లి యల్లమ్మ, ఎంపీటీసీ కంచిబెహరా, నాయకులు చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, వైద్య సిబ్బంది పెంటమ్మ, అన్నపూర్ణ, పుష్ప, వైసీపీ నాగరాజు, వలంటీర్లు అజయ్‌బెహరా, ప్రఫుల్లోబెహరా, ఝాన్సీ పాల్గొన్నారు.

పక్కాగా ఉపాధి పనుల నిర్వహణ



మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

కంచిలి: నిబంధనలకు అనుగుణంగా ఉపాధి పనులు చేపట్టాలని డ్వామా పీడీ వి.చిట్టిరాజు ఆదేశించారు. కంచిలి వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధిహామీ పనులకు సంబంధించి నిర్వహించిన సామాజిక తనిఖీల నివేదికలను తెలియజేసే ప్రజావేదిక గురువారం చేపట్టారు. 1376 పనులకు గాను వేతనాలు కింద రూ.18,06,16,653, మెటీరియల్ కాంపొనెంట్ కింద రూ.6,35,08,819 కలిపి రూ.24,41,25,472 ఖర్చు చేసినట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన లోపాలు తెలియజేసి జరిమానా విధించారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ వి.లవకుమార్, డ్వామా ఏపీడీ సీహెచ్ శ్రీనివాసరెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ శ్రావణ్ కుమార్, ఎంపీడీఓ నీరజ, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవ పాత్రో, ఏపీఓ జి.ధనుంజయ, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

మందస: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు మండల విద్యాశాఖాధికారులకు గురువారం వినతిపత్రాలను అందజేశారు. పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయుల జెడ్పీపీఎఫ్ షెడ్యూల్స్ జెడ్పీ కార్యాలయానికి పంపించడం, ఎరియర్ బిల్లులు పూర్తి చేయడంతో పాటు సేవా పుస్తకాలు అప్‌డేట్ చేయాలన్నారు. ఇటీవల మరణించిన ఉపాధ్యాయులు కృష్ణప్రశాంతి, కురా, నవ్యలకు రావాల్సిన బకాయిలు కుటుంబ సభ్యులకు వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సవర కిరణ్‌కుమార్, కర్రి సుందరరావు, నాయకులు వరప్రసాద్, కరుణాకర్, వైకుంఠరావు, తిరుపతిరావు, జగదీశ్వరరావు, చంద్రశేఖర్, ఢిల్లేశ్వరరావు, బైరాగి, ప్రభాకర్‌పట్నాయిక్, రామారావు పాల్గొన్నారు.

సామాజిక రుగ్మతలను రూపుమాపాలి



మాట్లాడుతున్న కోఆర్డినేటర్ సూర్యకళ

పలాస: సామాజిక రుగ్మతలను రూపుమాపి మహిళా సాధికారిత సాధించాలని పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాడ వెంకట మోహన్ చెప్పారు. కళాశాలలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ, చైల్డ్ హెల్ప్‌లైన్, బ్రెడ్స్ సంస్థ, కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాల్యా వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. అటువంటి వాటిని ప్రోత్సహించరాదని చెప్పారు. కార్యక్రమంలో పి.సి.పి.డి.ఎన్.టి. కోఆర్డినేటరు ఎస్.సూర్యకళ, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్లు ఎస్.సీతాదేవి, నర్మద, కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినేని పాపారావు, బెలగాన ప్రసాదరావు పాల్గొన్నారు.

కళాకారులకు గుర్తింపు



ధ్రువపత్రాలు అందుకుంటున్న కళాకారిణులు

ఇచ్ఛాపురం: పట్టణానికి చెందిన శ్రీవేంకటేశ్వర డ్యాన్స్ అకాడమీకి చెందిన శృతిపట్నాయక్, దట్టికా వ్యలు బిగ్రేడ్ నాట్య కళాకారులుగా గుర్తింపు పొందారని అకాడమీ అధ్యక్షుడు చిన్నా గురుస్వామి గురువారం తెలిపారు. ఇటీవల యాదగిరిగుట్టలో నిర్వహించిన నాట్య పోటీల్లో ప్రతిభకనబరచడంతో ఈ గుర్తింపు లభించిందన్నారు. విజయనగరంలోని మహారాజా కళాశాలలో నిర్వహిస్తున్న కూచిపూడి డిప్లమో కోర్సులు సైతం పూర్తి చేసుకుని ధ్రువపత్రాలు అందుకున్నారని చెప్పారు.

ఎంపీడీఓకు సన్మానం



వెంకటరమణను సన్మానిస్తున్న నాయకులు, సిబ్బంది

సోంపేట: మండల అభివృద్ధికి ఎంపీడీఓ బి.వెంకటరమణ చేసిన కృషి మరువలేనిదని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా సోంపేట నుంచి విజయనగరం జిల్లాకు వెళ్లిన ఎంపీడీఓను మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రజా ప్రతినిధులు, మండల పరిషత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం సోంపేట ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన కె.రామారావుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, ఏపీఓ ప్రమీల, ఏపీఎం రమణమ్మ, జెడ్పీటీసీ తడక యశోద, మాజీ ఎంపీపీ మంగి గణపతి, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, సర్పంచ్‌లు నగిరి ప్రభావతి, తామాడ పద్మావతి, పొందూరు గున్నయ్య, నాగం భాస్కరరావు, బట్టి మాధవరావు, ఎంపీటీసీ పొడుగు కామేష్, బుద్ధాన శ్రీకృష్ణ, మర్ల శంకరరావు, డి.ఢిల్లీరావు పాల్గొన్నారు.

పలాసలో యాత్ర-2 సంబరాలు



థియేటర్ వద్ద కేక్ కట్ చేస్తున్న సీదిరి శ్రీదేవి

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ భాస్కర్ రామ్ థియేటర్‌లో గురువారం యాత్ర–2 సినిమా రిలీజ్ సందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. మంత్రి సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు



కేంద్రాలను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ నూరుల్‌కమార్

కోటబొమ్మాళి: రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్‌కమార్ అన్నారు. కోటబొమ్మాళి ప్రభుత్వ హైస్కూల్లోని పోలింగ్ కేంద్రాలను గురువారం పరిశీలించారు. మరుగుదొడ్లు, తాగునీరు, దివ్యాంగుల ర్యాంపు ఏర్పాట్లపై ఆరా తీశారు. అనంతరం హైస్కూల్లోని తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. చదువులో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని హెచ్ఎం డి.గోవిందరావును ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.ఎల్.పాత్రుడు, డీటీ ఆర్.మధు, ఆర్ఐ శివరామకృష్ణ, వీఆర్‌ఓ పి.అఖిల్, బీఎల్‌ఓలు ఉపేంద్ర, ఈశ్వరరావు పాల్గొన్నారు.

నందిగాం: శాశ్వత వలసదారులు, మృతుల వివరాలను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ సూచించారు. గురువారం నందిగాంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తహసీల్దార్ వి.పద్మావతి, డీటీ భాగ్యలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ రామకృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికలకు సమాయత్తం కావాలి



మాట్లాడుతున్న ఈఆర్‌ఓ సుదర్శన్ దొర

ఇచ్ఛాపురం రూరల్: ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరమని నియోజకవర్గ ఈఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.సుదర్శన్ దొర అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని 33 మంది సెక్టారు ఆఫీసర్లు, బీఎల్‌ఓలు, రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. తహసీల్దార్ మూల భాస్కర అప్పారావు, ఎన్నికల డీటీ బలివాడ శ్రీహరి, డీటీ సదాశివుని గురుప్రసాద్, సీఎస్‌డీటీ కె.సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

సమర్థంగా ఎన్నికల నిర్వహణ



తహశీల్దార్ సురేష్‌ను కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సమర్థంగా ఎన్నికలు నిర్వహిస్తామని తహశీల్దార్ ఎం.సురేష్ అన్నారు. గురువారం మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, వైఎస్ ఎంపీపీ వంకరాజు, నాయకులు గురువారం నూతన తహశీల్దార్‌ను కలిశారు. కార్యక్రమంలో నాయకులు ఇరోతు హేమంత్,ఎం.గోపి,ఎస్.గౌతమ్, జి.విశ్వనాధం,ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి



బెల్లుపడ ఆర్‌బీకేను పరిశీలిస్తున్న వ్యవసాయ సంచాలకులు

ఇచ్ఛాపురం: రైతులు ఈ–క్రాప్‌లో పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ సంచాలకుడు జగన్మోహన్‌రావు సూచించారు. గురువారం రత్తకన్న, బెల్లుపడ గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలుపై ఆరా తీశారు. నువ్వుల పంటలో అధిక దిగుబడి సాధనకు రైతులకు మెలకువలు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.